తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
20.08.2025 | పేజీలు : 08



## అమ్మవారికి అగ్గిపెట్టెలో ఇమిడే చీర..

**అందించిన చేనేత కళాకారుడు నల్ల విజయ్**

వేములవాడ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి సిరిసిల్ల సాయి నగర్‌కు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ అగ్గిపెట్టెలో ఇమిడే పట్టుచీరను మంగళవారం ఆలయ ఈవో రాధాబాయి అందజేశారు. ఈ సందర్భంగా నల్ల విజయ్ మాట్లాడుతూ ఈ చీర పొడవు 5.5 మీటర్లు,వెడల్పు 48 ఇంచులతో 250 గ్రాములు బరువు కలదు.పూర్తి పట్టు దారాలతో, బంగారు జారి సహా 21 రకాల సుగంధ ద్రవ్యాలతో తయారు చేశామన్నారు. ఆయనకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు చేయగా ఈవో స్వామివారి ప్రసాదాలను అందజేసి సన్మానించారు.ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

**– రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,వేములవాడ (జనంసాక్షి):**



## రాజన్న సేవలో కేసీఆర్ సతీమణి

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సతీమణి శోభమ్మ, వారి మనువడు హిమాన్షులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి రాజన్న చిత్రపటాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అందజేశారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్లు, పట్టణ, మండల సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

**– వేములవాడ(జనంసాక్షి):**



## భారీ వర్షాలతో ప్రయాణం అగమ్యగోచరం

**వరదలతో దెబ్బతిన్న కామారెడ్డి - సిద్ధిపేట ప్రధాన రహదారి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన ఆధార అయినటువంటి కామారెడ్డి సిద్దిపేట వెళ్లేందుకు రాకపోకలు నిలిచిపోయాయి, హై లెవెల్ వంతెన నిర్మించాలని వివిధ పార్టీలు కార్యకర్తలు ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు, మాజీ మంత్రి కేటీఆర్ 10. 60 ఓట్లతో బ్రిడ్జి వంతెన చేపట్టాలని మా శంకుస్థాపన చేశారు, దానికిగాను ఉన్న రోడ్డును తొలగించి, మట్టి రోడ్డు వేశారు, కానీ నిర్మాణానికి నాలుగు పిల్లర్లు వేసి పనులు నత్త నడక సాగడంతో ఎగువ మానేరు నిండడంతో, నీరు వాగులోనికి వచ్చి చేరుతుంది , దీనితో మట్టి రోడ్డు వేసిన రోడ్డు కొట్టుకుపోయి ప్రమాదంలో ఉన్నది, దీనివల్ల కామారెడ్డి సిద్ధిపేట జిల్లా, రహదారులు బంద్ అయ్యాయి, దీనితో వివిధ గ్రామాలకు వెళ్లాలంటే, ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది, మరీ ముఖ్యంగా మండలంలో చదువుకునే పిల్లలకు చాలా ఇబ్బందికరంగా మారిపోయింది, ఇప్పటికైనా హై లెవెల్ వంతెన నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరుతున్నారు

**– గంభీరావుపేట (జనంసాక్షి):**

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు

- **స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి బిజెపి నాయకుల కపట దీక్ష..!**
- **విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కమాన్‌పూర్ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్**

**మంథని, (జనంసాక్షి) :** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్. ఎస్.అన్వర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే నిరసన దీక్ష పేరిట బిజెపి నాయకుల కపట దీక్ష చేపట్టారని విమర్శించారు. మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే మెజారిటీ గ్రామాల్లో కోట్లాది రూపాయలతో మెజార్టీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టింది మీకు తెలియదా..?, తాసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణం కోసం పాత భవనాన్ని తొలగిస్తున్న పనులు మీ కళ్ళకు కనబడటం లేదా..? అని ప్రశ్నించారు. కమాన్ పూర్ శ్రీపాద రావు విగ్రహం నుంచి పెంచికల్ పేట రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు నాలుగు కోట్లు కేటాయించగా టెండర్ పూర్తి అయింది.. వర్షాలు



పడుతుండటంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో ఆలస్యం జరుగుతున్నది.. దీనిపై రాజకీయమా..? అని అన్నారు. రాజాపూర్ లోని మంగపేట బ్రిడ్జి నిర్మాణానికి మూడు కోట్ల ఐదు లక్షలు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. కమాన్ పూర్ పెద్ద మండలాన్ని మూడు ముక్కలు చేసింది ఎవరో మీకు తెలియదా..?, తప్పు వారు చేస్తే మాపై నిందలా..! అని మండిపడ్డారు. పుట్ట మధు మంథని ఎమ్మెల్యేగా ఉండి మండలాన్ని మూడు ముక్కలు చేసినప్పుడు బిజెపి నాయకులు ఎందుకు నోరు మెదపలేదు..? అని ప్రశ్నించారు. త్వరలోనే కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుంచి శ్రీ పాద విగ్రహం వరకు రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టుతాం.. ఆ మంత్రి శ్రీధర్ బాబు చర్యలు చేపట్టాలని తెలిపారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మండలాన్ని చిన్న భిన్నం చేసిన బిజెపి నాయకులు ఎందుకు నోరు మెదపలేదు.. బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కయ్యారు కాబట్టే పదేళ్లు నోరు నిలప లేదా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు కపట దీక్షలు మాని మంత్రి శ్రీధర్ బాబుపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, ఏఎంసి డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్, జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గడప కృష్ణమూర్తి, మాజీ కో ఆప్షన్ ఎండి. ముస్తాక్, కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, నవునూరి నర్సాగౌడ్, చాట్ల రాయమల్లు, బోనాల సత్యం, చాట్ల గట్టయ్య, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహావిష్కరణకు రండి!

**మంత్రి పొన్నంకు కొనరావుపేట గౌడ సంఘం నాయకుల ఆహ్వానం**

కోనరావుపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆహ్వానించిన కొనరావుపేట మండల గౌడ సంఘం నాయకులు

**– కోనరావుపేట(జనంసాక్షి):**

# మహిళ హత్య కేసులో ఒకరికి జీవితఖైదు

**రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి టి.శ్రీనివాస్ తీర్పు**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనంసాక్షి):**

ఒక మహిళను రోకలి దుడ్డుతో తలపై కొట్టి మర్డర్ చేసిన యువకుడు గుడిలింగం పండరికి జీవిత కారాగార శిక్ష విదిస్తూ నిజామాబాద్ రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి తూముకుంట శ్రీనివాస్ మంగళవారం తీర్పు వెలువరించారు. కోర్టు తీర్పులోని వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం పదమూడు మంది సాక్ష్యుల వాంగ్మూలాలు నమోదు చేసుకుని, పదహారు ధ్రువీకరించుకున్న పత్రాలు, ఐదు వస్తుగత సాక్ష్యాలు మార్క్ చేసుకుని



అధ్యయనం చేసిన అనంతరం కామారెడ్డి జిల్లా బిచ్కుందమండల కేంద్రంలోని శివాజీ నగర్ నివాసుడైన పండరి కూలిపని చేస్తూ జీవించేవాడు. జల్సాలు, కల్లుకు అలవాటు పడ్డాడు. అవసరాలకు అవసరమైన డబ్బులు లేకపోవడంతో అతని దృష్టి దొంగతనాల వైపు మళ్ళింది. తన ఇంటికి దగ్గరగా ఒంటరిగా ఒక ఇంటిలో ఉన్న అరవై ఏళ్ల దళిత మహిళ గోనె కాశవ్వ ఉన్నది చూసి 29 సెప్టెంబర్, 2024 మధ్యాహ్నం మూడు గంటలకు ఆమె ఇంటిలోకి వెళ్లి రోకలి దుడ్డుతో ఆమె తలపై కొట్టి హత్య చేశాడు. అనంతరం ఆమె మెడలో ఉన్న బంగారు గుండ్లు, చెవులకున్న బంగారు నగలు దొంగలించాడు. సదరు నేరారోపణలు కోర్టు నేర న్యాయ విచారణలో నిరూపణ అయినట్లు నిర్ధారిస్తూ ముద్దాయి పండరికి హత్యానేరంకు గాను జవితఖైదు, దొంగతనం నేరంకుగాను ఐదు సంవత్సరాల కఠిన జైలుశిక్ష, షెడ్యూల్డ్ కులానికి చెందిన మహిళ అని తెలిసి నేరాలకు పాల్పడినందన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల పై అత్యాచారాల నిరోధక చట్టంలోని సెక్షన్ 3(2)(వి) ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధించారు. శిక్షలన్ని ఏక కాలంలో అనుభవించాలని జడ్జి శ్రీనివాస్ తమ తీర్పులో వ్రాశారు. పోలీసుల తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బంటువసంత్ ప్రాసిక్యూషన్ నిర్వహించినట్లు ఎస్ సి, ఎస్ టి కోర్టు లైజన్ పోలీస్ అధికారి రాజేశ్వర్ తెలిపారు.

# కందకుర్తి గోదావరి బ్రిడ్జి, పుష్కర ఘాట్లను పర్యవేక్షించిన సీపీ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనం సాక్షి) :** మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదలు వస్తున్న సందర్భంగా బోధన్ డివిజన్ పరిధిలో గల రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి బ్రిడ్జి, పుష్కర ఘాట్లను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రానున్న రెండు, మూడు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎవరు కూడా నీటి ప్రవాహం వద్దకు రాకూడదని కోరారు. అత్యవసర సమయంలో సంబంధిత రెంజల్ పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 59700 సంప్రదించాలని తెలియజేశారు. ఆయన వెంట బోధన్ ఏసీపీ పి.శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్ఐ కె. చంద్ర మోహన్, మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ ఏఈఓ గోపి కృష్ణ తదితరులు ఉన్నారు.

# గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



ముత్తారం ఆగస్టు 19(జనంసాక్షి) యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడిగా మొగిలి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడిగా కట్టేకోల పెద్ద మల్లయ్య యాదవ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం రోజున ముత్తారం మండలం ఓడేడ్ గ్రామం యాదవ సంఘం భవనంలో జరిగిన యాదవ సంఘం సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. నూతన ఎన్నికైన సంఘం నాయకులను కులస్తులు శాలలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు, 19 (జనంసాక్షి) :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పట్టణంలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మంగళవారం తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన వేడుకలకు ఆర్జీ-2 ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు హాజరై ముందుగా లూయిస్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన సంఘటనలను,చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకునేందుకు అద్దం పట్టేదిగా ఫోటోగ్రఫీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫోటోగ్రఫీ రంగంపై ఎందరో యువకులు ఆధారపడి జీవిస్తున్నారని, నేటి ఆధునిక యుగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకుని స్థిరపడాలని సూచించారు. ఆనంతరం ఫోటోగ్రాఫర్లందరూ కలిసి ఎస్ఓటుజీఎంని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలని పట్టణ అధ్యక్షులు అమ్మ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గూడెల్లి తిరుపతి, కోశాధికారి నిమ్మల కుమార్, రావుపాష, శంకర్, శ్రీనివాస్, ఐలవేని అనిల్, ఓదెలు, కుమారస్వామి, మోహన్, వెంకట్, శ్రావణ్, గుండా అశోక్, అఖిల్, సాగర్, రామంచ సాగర్ కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**వీణవంక ఆగస్టు19 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో మంగళవారం ప్రపంచ186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవన్ని ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్‌కు ముఖ్యఅతిథిగా ఏఎస్ఐ వెంకటరెడ్డి ఫోటోగ్రాఫర్ల మండల అధ్యక్షుడు సంగెం మోహన్ ఆధ్వర్యంలోఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. మండల ఫోటోగ్రాఫర్లకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ఫోటో గ్రాఫర్స్ మాట్లాడుతూ ఒక ఫోటో క్లిక్ ఎన్నో భావాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసే అద్భుతమైన శక్తి ఒక ఫోటో గ్రాఫర్ కి ఉంది అని అన్నారు. ప్రతిక్షణానికి మన కళ్ళ ఎదుట చెదరని జ్ఞాపకంగా నిలిపి ఉంచేది ఫోటో మాత్రమే కాలగర్భంలో కలిసిపో యిన చరిత్రకు సజీవ సాక్ష్యం చిత్రమే ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ గౌరవ అధ్యక్షులు ఏలే కుమార్,మండల సీనియర్ ఫోటోగ్రాఫర్లు కర్రె నాని యాదవ్, తూర్పాటి మోహన్,రవి,కళ్యాణం రాజు,బాలసాని దేవరాజు, తాటిపాముల శ్రీనివాస్,గంజి భాస్కర్, ఎండి షఫీ,శ్రీనివాస్,వినయ్ దయాకర్, కిరణ్,సంతోష్ శ్రావణ్, సుమన్,రఘు,తోటి ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

## బిఆర్ఎస్ విరాష్ట్ర నేత కంచర్ల రవి గౌడ్ డిమాండ్



**గంభీరావుపేట ఆగస్టు 19(జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం గంభీరా వుపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆనాడు పిసిసి అధ్యక్షుడిగా ఉన్న నేటి సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు విద్యార్థులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కరోనా సమయంలో కూడా విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేశారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటం ఆడుతోంది" అని విమర్శించారు. అలాగే గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనల్లో విద్యార్థులు ఆసుపత్రులు పాలవ్వడం, కొంత మంది విద్యార్థులు మృతి చెందడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శ నమని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రిగారిదగ్గరే ఉన్నా ఒకరోజు కూడా విద్యా శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించలేదని ఆరోపించారు. ఢిల్లీకి వెళ్లడమే తప్ప, రాష్ట్ర విద్యా సమస్యల పరిష్కా రంలో పూర్తిగా విఫలమయ్యారని కంచర్ల రవి గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాప గారి వివంత గౌడ్ సతీష్ ధనుష్ శ్రీకాంత్ విష్ణు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటిలపై ముఖ్య అధికారులతో సమావేశం



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 19 (జనంసాక్షి) :** సెప్టెంబర్ 10,11 తేదిలలో రెస్క్యూ స్టేషన్ 8 ఇంక్లైన్ కాలనీ నందు నిర్వహించనున్న 54 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటిల నిర్వహణపై మంగళవారం కన్ఫరెన్స్ హాల్ నందు కార్పొరేట్ రక్షణ జీఎం చింతల శ్రీనివాస్ ఏరియా ముఖ్య అధికారులతో సమావేశము నిర్వహిం చారు. ఈ కార్యక్రమములో ఏరియా బండివెంకటయ్య జీఎం ఏఎల్పి కె.నాగేశ్వర రావ్, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ రీజియన్ రక్షణ జీఎం ఎస్.మధుసూదన్‌లతో కలిసి మైన్స్ రెస్క్యూ పోటిల ఏర్పాట్లపై వర్క్ అలకేషన్‌ను తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 8 టీములు పాల్గొంటాయని, ఆర్జీ-1 ఒక టీము, ఆర్జీ-2,3, ఏఎల్పీ కలిసి ఒక టీము, శ్రీరాంపూర్ ఒక టీము, బెల్లంపల్లి, మందమర్రి ఒక టీము, భూపాలపల్లి ఒక టీము, కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు ఒక టీముగా పాల్గొంటాయని, అలాగే సింగరేణి వ్యాప్తంగా ఎంపిక చేసిన రెండు మహిళా టీములు ఇందులో పాల్గొననున్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని ఎంపిక చేసి రెండు పురుషుల టిములు, ఒక మహిళా టిమును నవంబర్‌లో నాగ్‌పూర్‌లో జరుగు జాతీయా స్థాయి రెస్క్యూ పోటిలలో పాల్గొంటారని వారు తెలిపారు. మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో పోటిల ఆహ్వానితులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా చూడాలని అధికారులకు కార్పోరేట్ జీఎం తగు సూచనలు చేశారు. ఈ సమావేశములో ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, వీకేపీ ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఉదయ్‌హరిజన్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (సివిల్) ధనుంజయ, డిజిఎం (ఐఇడీ) మురళీకృష్ణ, డిజిఎం (ఫైనాన్స్) వెంకటరామచంద్ర, డీజీఎం (నిమ్) హుస్సైనీ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డిజిఎం (వర్క్‌షాప్) ఎర్రం వెంకటరాంరెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఎస్ఇ (పర్చేజ్) పండరినాద్, డివైపిఎం నల్లివెల్లి వేణుగోపాల్, పర్యావరణ అధికారి వేణుకుమార్, ఐటి మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ బ్యాక్ వాటర్కు నీట మునిగిన పంట పొలాలు పరిశీలించిన ఆర్డీఓ



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 19 జనం సాక్షి...**నిజాంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల నీట మునిగిన పంట పొలాలను ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.మండలంలోని వెంకంపల్లి,తాండూర్,చినూర్ వాడి,నాగిరెడ్డిపేట ,వెంకంపల్లి లింగంపల్లి,బంజారా తండ గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో పర్యటించి నీట మునిగిన పంట పొలాలను ఎల్లారెడ్డి ఆర్టీవో పార్థ సింహారెడ్డి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో పార్థసింహారెడ్డి మాట్లాడుతూ నిజంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల సుమారు 1350 ఎకరాలు పంటలు నీట మునిగాయని రైతులెవరు ఆధర్యపడవద్దని నీట మునిగిన పంట పొలాలు సర్వే చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిక తయారు చేసి పంపించడం జరుగుతుందన్నారు.అలాగే చినూర్,వాడి,మెల్లకుంట తండా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.అకాల వర్షం కారణం వల్ల పాక్షికంగా కూలిపోయిన ఇండ్లకు 4500 పూర్తిగా కూలిపోయిన ఇండ్లకు 8000 రూపాయలు ప్రభుత్వం తరపున అందించడం జరుగుతుందని ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపారు.అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని పనులు నాణ్యతతో చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఏవో సాయికిరణ్,కార్యదర్శులు సరేందర్,పవిత్ర కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, వాసురెడ్డి,సంజీవులు,శ్రీధర్ గౌడ్,దివిటీ రావు,వస్త్రం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో రైతులకు అందుబాటులో యూరియా



**మంథని, (జనంసాక్షి) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని లో 900 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం పిఎసిఎస్ మంథని లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు తమ వెంట పట్టా దారు పాసు పుస్తకం, ఆదార్ జీరాక్స్ ప్రతులు తమ వెంట తీసుకు రావాలని కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని, రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ ల సహకారంతో యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపడుతు న్నారని,రైతులు తమ అవసరాల మేరకే యూరియా తీసుకొని వాడుకోవాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**చందుర్తి( జనం సాక్షి):** 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలో ఛాయచిత్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కెమెరా సృష్టికర్త లూయిస్ డాకురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందన్నారు. ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించిన గొప్ప వ్యక్తి లూయిస్ డాకురే అని వారు చేసిన కృషితోనే తమ కుటుంబాలు ఈ స్థాయికి వచ్చామని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ఫోటోవీడియో గ్రాఫర్లను గుర్తించి ఉపాధి కల్పనలో భాగంగా ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాపెల్లి గంగాధర్, కోశాధికారి బత్తుల ఉదయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సురేష్, కుమార్, ఫోటో వీడియో గ్రాఫర్లు లింగయ్య,రాంప్రసాద్, శ్రీకాంత్, రమేష్, సుభాష్, సుధీర్ లు పాల్గొన్నారు

## మత్తడి దూకుతున్న ఎగువ మానేరు



**గంభీరావుపేట ఆగస్టు 19 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని విస్తృతంగా కురుస్తున్న వర్షాలకు నర్మాల ఎగువ మానేరు నిండుకుండలా మారి మత్తడి దూకుతుంది. మానేరు ప్రాజెక్టు లోకి విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాలకు పాల్వంచ, కూడవెల్లి వాగుల వరద నీరు భారీగా రావడంతో ఎగువ మానేరు నీటి నిల్వ సామర్థ్యం 31 అడుగులకు గానూ 31 అడుగులకు చేరి మత్తడి దూకుతున్నది. ఎగువ మానేరు దిగువన ఉన్న రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు చెప్పారు. వాగుల వద్ద రైతులు ఎవరు కూడా పశువులను కట్టి వేయవద్దని, గంభీరావుపేట నుంచి లింగన్నపేట మధ్యలో ఉన్న వాగులో మట్టితో పోసిన రోడ్డు, వాగు ఉధృతంగా రావడం వల్ల రాకపోకలు నిలిచిపోయాయి. కాబట్టి ప్రయాణికులు చూసుకుంటూ వెళ్లగలరని అధికారులు ఎమ్మార్వో మారుతి రెడ్డి, ఎస్సై రమాకాంత్ , ఈవో నిఖిల్ రెడ్డి , కోరారు,



## ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**మంథని,(జనంసాక్షి) :** అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ 71వ జన్మ దినోత్సవ వేడుకలను కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివారహ స్వామి టెంపుల్ లో పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ–పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్డీ పట్టాను పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు



పెద్ద కొడప్గల్ ఆగస్టు 19 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న బురే నాగనాథ్ పీహెచ్డీ పట్టాను పొందారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారా యణన్, ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదుగా పీహెచ్డీ పట్టాను పొందారు. ఈ సందర్భంగా నాగనాథ్ మాట్లాడు తూ.. పీహెచ్డీ పట్టాకు పొందాలనే కల నెరవేరిందని, సహకరించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వగ్రామమైన పడంపల్లి గ్రామస్తులు, మిత్రులు,ఉపాధ్యాయ బృందం, పలువురు నాగనాథ్ ను అభినందిస్తున్నారు.

## రాజన్న సన్నిధిలో కెసిఆర్ సతీమణి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (జనంసాక్షి).**మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరు రావు సతీమణి శోభ, కేటీఆర్ తనయుడు హిమాన్షు మంగళవారము స్వామివారిని దర్శించుకున్నారు వారు ఆలయానికి చేరుకోగానే ఆల అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు కేసీఆర్ సతీమణికి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.ఆమె వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవి రాజు, మాజీ బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## వివిధ రంగాల ఇద్దరు వ్యక్తులకు సన్మానం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19, (జనం సాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రా నికి చెందిన వివిధ రంగాల ఇద్దరు వ్యక్తులకు మంగళవారం నాయకులు ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రఫి రంగంలో ముత్యాల ప్రభాకర్ రెడ్డి పే రు, ప్రఖ్యతలు సాధించగా, బ్రతికుం డగానే అవయవ దానాలకు (దేహ దా నం) అంగీకారం రాసి ఇచ్చిన దుప్పెన రమేష్ను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎనగందుల నర్సం హులు, ప్రముఖ వ్యాపా రి మిత్ర యూత్ అధ్యక్షులు స్వామి గౌడ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్టార్ ఫంక్షన్ హాల్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం నిర్వహించారు. లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసిన సభ్యులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కరిగే కాలములో చెదరని మధుర స్మృతులకు ప్రతిబింబాలు ఫోటోలు ప్రతి ముఖ్య సన్నివేశాన్ని కెమెరాలో బందించి, జీవితకాలం వాటిని పదిలంగా దాచుకుని, అలనాటి జ్ఞాపకాల్ని మళ్ళీ మళ్ళీ తనివితీరా వీక్షించుకునే అవకాశాన్ని ఇచ్చే తీపిగుర్తులు అన్నారు. .. వెయ్యి పదాలతో చెప్పిన భావాన్ని ఒక ఫోటో చరిత్రను మన కళ్ళకు కట్టినట్టు చూపెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులు మహమ్మద్ అజీముద్దీన్, ప్రధాన కార్యదర్శి పెంజర్ల తిరుపతి యాదవ్, మహమ్మద్ ఫక్రుద్దీన్, మహమ్మద్ షాదుల్, మారోజు కుబేర స్వామి, మారోజు నరసింహచారి, దయాకర్, ఆరే రాజు, బసవపురం కృష్ణ, పాలోజు శంకర్, వేముల శ్రీధర్, గనగోని బంటి, కొండ శివ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 50శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలు



**ముత్తారం ఆగస్టు 18(జనంసాక్షి)** రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పరికరాలను (ఎస్ఎంఏఎం) వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేయనున్నారని ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష మంగళవారం తెలిపారు. సన్న,చిన్న కారు రైతులతోపాటు మహిళా రైతులకు 50% సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడం జరుగుతుం దని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పరికరాలు చేతి పంపులు,పవర్ స్ప్రేయర్, రోటోవేటర్ ,సీడ్ కం ఫర్టి డ్రిల్, పవర్ టిల్లర్ కల్టివేటర్, బ్రష్ కట్టర్, స్ట్రాబెయిలర్ ,పవర్ విడర్ అందుబాటులో ఉంటాయని అన్నారు.ఈ సందర్భంగా వారు దరఖాస్తు చేసుకునే లబ్ధిదా రులు తమ పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,దరఖాస్తు ఫారం,పాస్ ఫోటో తో దరఖాస్తు చేసుకోవాలని ట్రాక్టర్ తో నడిచే పరికరాలు కావలసిన లబ్ధిదారులు ట్రాక్టర్ కి సంబంధించిన పత్రాలతో వ్యవసాయ విస్తరణాధికారిని వద్ద దరఖాస్తు చేసుకోవాలన తెలిపారు.

## అందుబాటులో సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు

### కమాన్‌పూర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ



**మంథని, (జనంసాక్షి) :** ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాలను అందించనున్నట్లు కమాన్ పూర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కమాన్ పూర్ మండలానికి గాను బ్యాటరీ స్ప్రేయర్స్ అందుబాటులో ఉన్నవి మొత్తం - 61, అందులో జనరల్ కేటగిరి లో - (50) ఎస్సీ కేటగిరిలో -10, ఎస్ టి కేటగిరీలో - 1, మరియు పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ మొత్తం - (15) జనరల్ కేటగిరి - 13, ఎస్సీ కేటగిరి - 2, రోటోవేటర్స్ మొత్తం - (5) జనరల్ కేటగిరి - 4, ఎస్సీ కేటగిరి - 1, సీడ్ కం ఫర్ట్ డ్రిల్లర్ మొత్తం - (1) జనరల్ కేటగిరి - 1 ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివేటర్లు, ఎంబి క్లౌ మొదలగునవి) మొత్తం- (5) జనరల్ కేటగిరి -3, ఎస్సీ కేటగిరి-2, బ్రష్ కట్టర్ మొత్తం (1) జనరల్ కేటగిరి - 1, పవర్ వీడర్(1 ), పవర్ టిల్లర్ (1), స్ట్రా బెలర్ (1) అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు సంబంధిత రైతు వేదికలో ఈనెల 28 లోగా అప్లికేషన్ లు అందజేయా లన్నారు. అప్లికేషన్ ఫారం, 2 పాస్ సైజ్ ఫోటోలు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ సంబంధిత యాత్రలకు ఆర్ సి బుక్ జిరాక్స్, సన్న,చిన్న కారు రైతుల దరఖా స్తు చేసుకు నే రైతు సోదరులు ఫ్యామిలీ టోటల్ ల్యాండ్ హోల్డింగ్ సర్టిఫికెట్ జత చేయాలని పేర్కొన్నారు.

## ఆశావర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వము 18,000 వేతనం చెల్లించాలి



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 19 జనం సాక్షి...**ఆశవర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లిం చాలని,ఆగస్టు నెల పారితోషికాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలని,18000 వేతనాన్ని చెల్లించాలని మండలంలోని ఆయా గ్రామాల ఆశావర్కర్లు కోరుతూ మంగళవారం స్థానిక మెడికల్ ఆఫీసర్ సృజన్ కుమార్కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ పిఎఫ్,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని,గత ప్రభుత్వం హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని,ఆశావర్కర్లకు పని భారం తగ్గించాలని పారితోషికం లేనిపనులు చేయిం చకూడదని,2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్.సి ఏరియర్ వెంటనే చెల్లించాలి.50 లక్షల ఇన్సూరెన్స్ చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, ఆశవర్కర్లు చేస్తున్న పారితోషికం లేని పనులన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోవాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు చెల్లించాలి,ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ఆరు నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని మరియు ఇతర పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు బిర్యాని పంపిణీ



**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 19,(జనం సాక్షి)** మండలం లోని డబ్బా గ్రామానికి చెందిన లింగంపల్లి గంగ చిన్నయ్య తన పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ చికెన్ బిర్యానీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి నా పుట్టిన రోజు కు ఇలా పేద విద్యార్థులకు బిర్యానీ స్వయంగా వండి పెట్టడం నాకు చాలా ఆనందంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దేశెట్టి జీవన్ చిన్నయ్యను అభినందించారు.ప్రధానోపాధ్యాయుల బృందం, గ్రామ స్తులు అందరూ చిన్నయ్యను అభినందించారు.ఈ కార్యక్రమం లో పిల్లల పేరెంట్స్, మునుగురి చంద్రయ్య, గొర్రె రాజేష్, సంతోష్ లు పాల్గొన్నారు.

## బోనాలతో బారులు తీరిన మహిళలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (జనంసాక్షి)**వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులు మంగళవారము శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాల మొక్కులు సమర్పిస్తుంటారు. మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం వండి పసుపు కుంకుమలతో బోనం అలంకరింపజేసి డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేసుకుం టూ వెళ్లారు. అమ్మవారికి బోనం మొక్కు చెల్లించుకొని బెల్లం శాఖ ఓడి బియ్యం మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనానికి సుమారుగా 4 గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు.

## సుందిళ్ల బరాజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని సుందిళ్ల బ్యారే జీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాలు పడి ఎగువనుంచి భారీగా వరదనీరు చేరి గోదావరి నది నిండుగా ప్రవహి స్తోందని, నీళ్లు వృధాగా పోతుంటే గోదావరి నది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెళ్లబోసుకుంటుందన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్ధంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా.. కానీ నేడు నీళ్లన్ని వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగప డకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సాధ్యం కాదనుకున్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ సుందిళ్ల బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ఒక ప్రాంతానికి పరిశ్రమనో ప్రాజెక్టు వస్తే దానిలో ఏదైనా సమస్య ఉంటే అక్కడి నాయకులు సరిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలే తప్ప దానిని పూర్తిగా పనికి రాకుండా చేయవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగుపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు.


## మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి మద్దతుగా సదా శివనగర్



**ఆగస్టు 19 ( జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్ర ంలోని అన్ని కుల వృత్తుల వారు మరియు స్వర్ణకార సంఘం నాయకులు మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి మద్దతు తెలియజేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ఉద్యమకారుల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు మార్వాడి గో బ్యాక్ ఉద్యమ నాయకులు బంటు భూమేష్ గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని మార్వాడి గో బ్యాక్ ఉద్యమాన్ని కొనసాగించాలని తెలియజేశారు.

## చెరువును తలపిస్తున్న రహదారి

### పట్టించుకోని అధికారులు



**ముత్తారం ఆగస్టు 19(జనంసాక్షి)** ముత్తారం మండలం కేషవ్ పల్లి గ్రామం లోని ప్రధాన రహదారి చెరువును తలపిస్తోంది.మోకాలి లోతు బురద నీటిలో వాహనదారులు,పాదచారులు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆ రహదారికి ఇరువైపులా కాలువలు కురుకపోవడంతో ఇళ్లలోని మురు గునీరు,ఇటీవల కురిసిన వాన నీరు చేరి చెరువులా మారిందని గ్రామస్తులు అంటున్నారు.నీరు వెళ్లే మార్గం లేక పోవడంతో రోడ్డుపై వున్న నీరు బురదమయంగా మారిందని.ఆ నీటిలో దోమలు వృద్ధిచెందే అవకాశాలు కనిపిస్తున్నాయని.ఆ గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే మురుగు నీటిని దాటుకుంటూ వెళ్లాల్సిందేనని అంటున్నారు .గ్రామ ప్రజలు ఈమార్గంలో గుండా వెలుతూ ఇబ్బందులు ఎదుర్కోవ డమే కాకుండా నిలిచివున్న మురుగు నీటితో రాకపోకలు సాగించడం వల్ల అంటువ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా దోమలు కుడు తున్నాయని, దీంతో ఏం రోగాలు వస్తాయోనని స్థానికులు భయభ్రాం తులకు గురవుతున్నారు. స్థానికులు గ్రామపంచాయతీ అధికారికి చెప్పిన కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరి ంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పండుగల సమయం..జాగ్రత్తలు పాటించండి

### రాష్ట్ర ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



**మంథని, (జనంసాక్షి) :** తెలం గాణ రాష్ట్రంలో గత కొన్ని రోజు లుగా జరిగిన విద్యుత్ సంఘట నలు దురదృష్టకరం అని తెలం గాణ రాష్ట్ర ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఒక ప్రకట నలో తెలి పారు. పండు గలు, వర్షాకాలం లో విద్యుత్ సంబంధిత జాగ్ర త్త లు రాష్ట్ర ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని పిలుపు నిచ్చారు. వినాయకుడి మండపాల దగ్గర, రాకపోకల దగ్గర జాగ్రత్త ు పాటించాలని సూచించారు. నీటితో నిండిన ప్రదేశాలలో విద్యుత్ తీగలకు దగ్గరగా వెళ్ళవద్దని, గృహాలలోనూ తడిగా ఉన్న చేతులతో స్విచ్లను ఆన్,ఆఫ్ చేయకూడదని సూచించారు. పిల్లలను విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలనిమీ జాగ్రత్త.. మీ కుటుంబ భద్ర త..! అని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

## పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసిన ఆర్ టిఏ



**వీర్నపల్లి, ఆగష్టు 19 (జనంసాక్షి):** వీర్నపల్లి మండల పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ వాహన పన్ను, వాహన పత్రాలు సరిగా లేనటువంటి సిద్దిపేట జిల్లాకు చెందిన ఒక ప్రైవేట్ బస్సును సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే వాహన పత్రాలు లేని ట్రాక్టర్ ట్రైలర్లు సీజ్ చేసి ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ కి తరలించామన్నారు. సీజ్ చేసిన వాహనాల పైన సుమారు 4 లక్షల వరకు రవాణా శాఖ ఖజానకు అపరాధ రుసు ము రావచ్చని తెలిపారు. రవాణా శాఖ పరంగా వాహన పన్ను కట్టుకోవడానికి 30 రోజుల గడువు ఇచ్చినా కూడా కట్టని వాహ నాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపరాదని ప్రతి సరుకు, రవాణా, పబ్లిక్ వాహనాలు తమ వెంట అన్ని పత్రాలు, సరుకుకు సంబంధించిన బిల్లులు పెట్టుకోవాలని తెలియజేశారు. ఇట్టి తనిఖీల్లో జిల్లా ఇన్చార్జ్ కానిస్టేబుల్ ప్రశాంత్ ఉన్నారు.

# పట్టణంలోని వార్డులలో సమస్యలను పరిష్కరించాలి



## మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**బోధన్, ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు వినతిపత్రం అందించారు. వర్షాల వల్ల 38వార్డులలో ఉన్న రోడ్లు డ్రైనేజీ, శాని టేషన్ విష యంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. మరీ ముఖ్యంగా 35 వ, 12వ వార్డులలో రోడ్లు పైన ఏర్పడిన గుంతలను పూడ్చాలని డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని, వర్షాల వల్ల ఇండ్ల మధ్యలో నిలిచి ఉన్న నీటిని తొలగించాలన్నారు. మురుగు నీరు నిలువ వల్ల దోమలు ఎక్కువ అవ్వడం దానితో ప్రజలు అనారోగ్యానికి గురై విషజ్వరాలు ప్రబలుతున్న పరిస్థితి అదే విధంగా రాబోయే రోజుల్లో వినాయక చవితి పండగ ఉన్నందున మండపాల ముందు అక్కడ పరిసరాలు శుభ్రం చెయ్యాలని కోరారు. ఇదే నెలలో మిలాదునబి మైనార్టీల పండగ సందర్భంగా ర్యాలీ తీస్తారన్నారు. ఈ రెండు పండగల సందర్భంగా వీధి దీపాలు అవసరం ఉన్నచోట కొత్తగా బిగించాలని మరియు వినాయక మండపాల దగ్గరలో అవసరం ఉన్నచోట డస్ట్, మొరం వేసి ప్రజలకు ఇబ్బందులు కాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెరక రామకృష్ణ, బోధన్ బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు నాగుల రవిశంకర్ గౌడ్, శంకర్, అబ్దుల్ రహీం, అత్తారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేశవ్‌వేణు జన్మదిన వేడుకలు



**బోధన్, ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో మంగళవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రియతమ నాయకుడు కుర్మ సంఘం జిల్లా అధ్యక్షులు హుడా చైర్మన్ కేశవ్ వేణు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ మేరకు భవిష్యత్తులో కేశవ్ వేణు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి కురుమ సంఘం అధ్యక్షులు సిరిగిరి రామ్, కార్యదర్శి గౌరుగొండ, అశోక్ సభ్యులు శ్రీనివాస్, నాగొండ, ఈరు గొండ, గంగా ధర్, శేఖర్, యువకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సాగర్ వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**బోధన్, ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం మంజీరాకు ఆనుకొని ఉన్న హంగర్గ గ్రామాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సందర్శించారు. భారీ వర్షాల నేపథ్యంలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తివేయడంతో వరద నీరు హాంగర్గ గ్రామాన్ని ముంచే ప్రమాదం ఉండడంతో ఈ మేరకు వరద ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ నీటి ప్రవాహాన్ని గమనించాలని ఆయన ఆదేశించారు. వరద ప్రభావం ఉధృతంగా ఉంటే వెంటనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట బోధన్ మండల తహశీల్దార్ విఠల్, ఎంపీడీవో మధుకర్, వ్యవసాయ శాఖ అధికారి సంతోష్ నాయక్,మండలంలోని హంగార్గ గ్రామ శివారులో ఎస్ ఆర్ ఎస్ పి బ్యాక్ వరద ప్రవాహంను పరిశీలించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

## ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకలు

**సదాశివనగర్ ఆగస్టు 19 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సదాశివనగర్ మండల యూనియన్ సభ్యులు ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె కి కొబ్బరికాయ కొట్టి పూలమాలయ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు లడ్డు, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు దీకొండ శ్రీధర్, తుమ్మ సాయి బాబా, శ్రీకాంత్ రెడ్డి, ప్రశాంత్ ,వంశీ, రవితేజ, సాయి పాల్గొన్నారు.



## అదుపుతప్పిన ఆర్టీసీ బస్ బస్సులో ప్రయాణికులు సురక్షితం

**గాంధారి, ఆగస్టు19 (జనం సాక్షి)**గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సీతాయిపల్లి మీదుగా ఎల్లారెడ్డి వెళ్తుండగా రోడ్డు మొత్తం గుంతలుగా ఉండి వర్షం ప్రభావంతో బురదమయంగా మారడంతో పాటు బస్సు బేరింగ్ ఫెయిల్ అవ్వడం తో బస్సు అదుపుతప్పి రోడ్డు దిగి చెట్లల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ అప్రమత్తతో ఉండడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది అని స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 20 మంది ప్రయాణికులు, విద్యార్థులు ఉన్నారు. స్వల్ప గాయాలు మినహా ఎవ్వరికి ఏమీ జరగకపోవడంతో అందరూ బస్సులో ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని తెలిపారు.

## ఈ పిల్లలే రేపటి శాస్త్రవేత్తలు



**ముస్తాబాద్ ఆగస్టు 20( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, టి ఎల్ ఎం , మండల విద్యాధికారి నిమ్మల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి వివిధ హోదాల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మార్వో ఆర్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు మొదటి దశలోనే చదువు ఏ విధంగా ఉందని ఉపాధ్యాయులకు తెలిసిపోతుంది, ఇలాంటి ప్రయోగాల్లో వలన విద్యార్థి యొక్క మేధస్సును పెంచడానికి ఉపయోగపడుతుంది, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు వారంలో ఒకరోజు విద్యార్థుల చేత ప్రయోగాలు చూపిస్తే రేపటి రోజుల్లో ఇలాంటి విద్యార్థులే దేశానికి శాస్త్రవేత్తలుగా అవుతారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లచ్చులు, ఎస్సై గణేష్, వివిధ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రముఖులు పాల్గొన్నారు

# ఎస్సీ కాలనీలో నీటిబోరు



**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలంలోని రంగ సాయిపల్లి గ్రామం దళిత కాలనీలో నీటి సమస్య ఉందని తెలపగా వెంటనే స్పందించిన కేంద్రమంత్రి బండి సంజయ్ బోర్ వేయించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రమంత్రికి, ఇందుకు సహకరించిన మండల బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ కట్ట రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మునిగంటి శ్రీనివాసచారి రంగసాయిపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు మండల శేఖర్ లింగంపల్లి శ్రీనివాస్ కార్యకర్తలు బసవెని శేఖర్ నీలం రవి కోటగిరి ప్రశాంత్ చారి ఓరుగంటి మహేష్ చిలుముల శేఖర్ నాయకులు పాల్గొన్నారు

# సామూహిక కుంకుమార్చన



**వేములవాడ (జనంసాక్షి):** విశ్వహి ందూ పరిషత్ సామాజిక సమరత ఆధ్వర్యంలో లోక కళ్యాణం, దేశ రక్షణ ,హిందూ సంఘటన కోసం వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవ ణలో సామూహికంగా సింధూర కుంకుమ అర్చన నిర్వహించామని గుమ్మల సత్యం పేర్కొన్నారు. అనంతరం ముఖ్య వక్తగా శ్రీమతి శోభారాణి తెలంగాణ సామాజిక సమత మాట్లాడుతూ మహిళలు సామూహికంగా పూజలు చేయడం వల్ల హిందూ ఐక్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 750 మంది మహిళలు భక్తి చేతులతో లలితా సహస్రనామాలు పారాయణం చేసుకుంటూ కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చేపూరి అశోక్, కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ ,తెలంగాణ గోరక్ష సభ్యులు ఊట్నూరి రాధాకృష్ణన్ రెడ్డి, జిల్లా ఉప అధ్యక్షులు స్వరూప రాణి కరసేవకులు ఘర్షకుర్తి వెంకన్న ,గడప నాగుల రాముల్ ,గౌరీశెట్టి శ్రీనివాస్, డాక్టర్ చీకోటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం మాజీ ప్రభుత్వ విప్‌ను కలిసిన టిఆర్ఎస్ నేతలు



సదాశివ నగర్ ఆగస్టు 19 (జనం సాక్షి) కామారెడ్డి జిల్లాలో ఏర్పడిన యూరియా కొరతాను నివారించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నించాలని మాజీ జడ్పిటిసి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కలిసి టీఆర్ఎస్ నాయకులు. విజ్ఞప్తి చేశారు మంగళవారం ఎరువుల కోసం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వ్యాపారస్తుల వద్దకు వచ్చిన రైతులు ఎలాగైనా తమకు యూరియా ఎరువులు కొరత తీర్చే విధంగా ప్రయత్నించాలని రామారెడ్డి మండలం రైతులు కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎగంపగోవర్దన్ ను కోరినారు.ఎరువుల కొరత తీర్చడానికి టిఆర్ఎస్ పెద్దలతో మాట్లాడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేసే విధంగా ప్రయత్నిస్త అన్నారు..గత పదేళ్లు ఏనాడు ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడలేదన్నారు.. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకుడు జంగం పెట్ కాసర అనిల్ ,దత్తు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి ఆర్డీవో శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 19,( జనం సాక్షి )** ఎర్ద%శీ%డి గోదావరి ప్రవాహాన్ని ఆర్డివో శ్రీనివాస్, తహసీల్దార్ వరప్రసాద్ పరిశీలించారు. పోచంపాడు డ్యామ్ గేట్లు తెరిసినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సూచించారు.ముంపుకు గురు అయ్యే కాలనీలో పర్యటించి , వారిని ఇండ్లను కాలిచేసి హైస్కూల్లో గాని, బంధువుల ఇండ్లలో ఉండాలని అన్నారు. వారి వెంట ఆర్ఐ రమేష్, కార్యదర్శి పూదరి మనోజ్, కారోబార్ రతన్, సిబ్బంది సేర గంగాధర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** నూతనంగా ఎన్నికైన కమాన్ పూర్ మండల ఫోటో,వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని మంగళవారం స్థానిక ఆదివరాహ స్వామి దేవాలయంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ,అనంతరం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కెమెరా సృష్టి కర్త లూయిస్ దాగురె గారి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, మండల అధ్యక్షులు కొండి అనిల్ కుమార్ , ఉపాధ్యక్షులు బర్ల సది, ప్రధాన కార్యదర్శి దబ్బెట సంతోష్ , కోశాధికారి జంగిలి పోచాలు , మాజీ అధ్యక్షులు వడ్లకొ ండ తిరుపతి, సందవేణి నాగరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, పోల్దసారి రమేష్, మాజీ కోశాధాకారి కొత్తపల్లి సతీష్, గోస్కుల కుమార్, ముత్యం సతీష్,నారాయణ, కుమార్, అనీల్, చింటూ, సాయి, అభి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని ప్రజలు నీటిని వృథా చేయకండి

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, జూలై 19 ( జనం సాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటిని నిల్వ చేసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషన ర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సం దర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు వచ్చేటప్పుడు తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని నీటిని వృథా చేయకుండా వాటికి క్యాప్ లు బిగించాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీరు అధిక స్పీడ్ తో వస్తాయని అదే మాదిరిగా ఆఫ్ చేసినప్పుడు రివర్స్ లో కూడా ప్రజలు వాటర్ లో వేసిన ఇంటి ముందు డ్రైనేజ్ లో వేసిన పైప్ నుండి నీటిని వెనక్కి తీసుకొని పైప్ లోనే స్టోర్ చేసుకుంటాయని నీటిని మళ్ళీ విడుదల చేసినప్పుడు తిరిగి అదే పైపు నుండి నీరు వచ్చి దానిని సేవించిన వారికి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు గమనించి పైపులకు డమ్మీలు బిగించుకోగలరని విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని మీ ఇంటి చుట్టూ పరిసరాలలో కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని వారంలో రెండు రోజులు డ్రై డే నిర్వహించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న దర్యాపూర్ టిజిఎంఎస్ ప్రిన్సిపల్




**ముత్తారం ఆగస్టు 19(జనంసాక్షి )**ముత్తారం మండలం దర్యాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.సంతోష్ కుమార్ మంగళవారం రోజున హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వోకేషన్ కార్యక్రమంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ ముఖ్య అతిథిగా హాజరు కాగా,ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా ఆయనకు ఈ డాక్టరేట్ పట్టా అందించారు. దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా కేసరి సంతోష్ కుమార్ పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం,ఉపాధ్యాయుల శిక్షణా ప్రమాణాల పెంపులో విశేష పాత్ర పోషిస్తూ ఆదర్శవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ డాక్టరేట్ పట్టా అందుకోవడం పాఠశాలకు మాత్రమే కాకుండా మొత్తం ఉపాధ్యాయ వర్గానికి,రాష్ట్ర విద్యా శాఖకి గర్వకారణంగా నిలిచింది. ఈ క్రమంలో గవర్నర్ జిస్ను దేవ్ వర్మ, ఓయూ వీసీ ఎం.కుమార్ ప్రొఫెసర్, ప్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 50 శాతం సబ్సిడీపై అందుబాటులో వ్యవసాయ యంత్రాలు

### రామగిరి మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్

**మంథని, (జనంసాక్షి) :** ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాలను అందిసు న్నట్లు రామగిరి మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలానికి గాను బ్యాటరీ స్ప్రేయర్స్ అందుబాటులో ఉన్నవి మొత్తం - 89 అందులో జనరల్ కేటగిరి లో - (73) ఎస్సీ కేటగిరిలో -15, ఎస్ టి కేటగిరీలో - 1, మరియు పవర్ ఆపరేటర్ స్పేయర్స్ మొత్తం - (18) జనరల్ కేటగిరి - 15, ఎస్సీ కేటగిరి - 3, రోటోవేటర్స్ మొత్తం - (5) జనరల్ కేటగిరి - 4, ఎస్సీ కేటగిరి - 1, సీడ్ కం ఫర్ట్ డ్రిల్లర్ మొత్తం - (1) జనరల్ కేటగిరి - 1




ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివేటర్లు, ఎంబి క్లా మొదలగునవి) మొత్తం- (5) జనరల్ కేటగిరి -4, ఎస్సీ కేటగిరి-1, బ్రష్ కట్టర్ మొత్తం (1) జనరల్ కేటగిరి - 1, పవర్ వీడర్(1 ), పవర్ టిల్లర్ (1), స్ట్రా బెలర్ (1) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు సంబంధిత రైతు వేదికలో ఈనెల 28 లోగా ఏఈఓ లకు అందించాలని పేర్కొన్నారు. అప్లికేషన్ ఫారం, 2 పాస్ సైజ్ ఫోటోలు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ సంబంధిత యాత్రలకు ఆర్ సి బుక్ జీరాక్స్, సన్న,చిన్న కారు రైతుల కేటగిరీలో దరఖాస్తు చేసుకునే రైతు సోదరులు ఫ్యామిలీ టోటల్ ల్యాండ్ హోల్డింగ్ సర్టిఫికెట్ పత్రాలను జతపరచాలని తెలిపారు.

## నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన :సాలూర మండల వ్యవసాయ శాఖ అధికారి



**బోధన్, ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** భారీ వర్షాలకు సాలుర మండ లంలో నష్టపోయిన పంట పొలాలను మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్వేత పరిశీలించారు. భారీ వర్షాలకు వరి, కంది, సోయా పంటలకు అపార నష్టం కలుగుతుందని అందువల్ల నివారణ చర్యలను ఆమె వివరించారు. కంది వాతావరణ ఆధారిత సలహాలుప్రస్తుత పంట మొలక దశ నుండి కొమ్మల ఎదుగుదల దశలో ఉంది.నీటి ముంపుకు గురైన పంటలో వేరుకుళ్లు తెగులు వచ్చే అవకాశం ఉంది.వేరుకుళ్లు తెగులు నివారణకు మెటాలాక్సిల్ మందు 2 గ్రా ఒక లీటరు నీటికి కలిపి, నేల బాగా తడిచేటట్లు మొక్కల మొదళ్ల చుట్టూ పోయాలి.వరి పంట ౹ వాతావరణ ఆధారిత సలహాలునీటి ముంపుకు గురైన పొలాలలో సల్ఫైడ్ దుష్ప్రభావం రాకుండా ముందుగా నీటిని బయటకు పంపాలి. కూరగాయలు వాతావరణ ఆధారిత సలహాల ౹అధిక వర్షాల కారణంగా టమోటా, వంగ, మిరప మరియు బంది నారుమడులలో నారుకుళ్లు తెగులు వచ్చే అవకాశం ఉంది.నారుకుళ్లు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మందు 3 గ్రా ఒక లీటరు నీటికి కలిపి, నేల బాగా తడవేటట్లు మొక్కల మొదళ్ల చుట్టూ పోయాలి. సోయా వాతావరణ ఆధారిత సలహాలుప్రస్తుత సోయా పంట శాఖీయ దశ నుండి పూత మరియు పింద అభివృద్ధి దశలో ఉంది.అధిక వర్షాలు కారణంగా పంటలో వేరుకుళ్లు తెగులు ఆశించే అవకాశం ఉంది .వేరుకుళ్లు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మందు 3 గ్రా ఒక లీటరు నీటిలో కలిపి, నేల బాగా తడిచేటట్లు మొక్కల మొదళ్ల చుట్టూ పోయాలి. ఆమెతో పాటు సాలూర సహకార సంఘం చైర్మన్ ఆల్లె జనార్ధన్, ఏఈవో, రైతులు ఉన్నారు.

## బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్

### మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (జనంసాక్షి) :**తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ గత కొన్ని రోజులుగా రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మభ్యపెడుతోందని, రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి పై, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులపై, బిజెపి నాయకులపై ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారని మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీసీ బిల్లు, బీసీల రిజర్వేషన్ల విషయంలో రేవంత్ రెడ్డి కి మొదటి నుంచే స్పష్టత లేదని, ఈ అంశాలను బిజెపి పై నెట్టే ప్రయత్నం చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ప్రయత్నమే తప్ప, బీసీలకు మేలు చేయాలన్న ఉద్దేశం ఆయనకెప్పుడూ లేదన్నారు.బీసీల రిజర్వేషన్ బిల్లు ప్రక్రియను ఆయన రాజ్యాంగబద్ధంగా అమలు చేయలేదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పట్టించుకోలేదని, బీసీ కోటాలో ముస్లింలకు రిజర్వేషన్ ఎందుకు ఇస్తున్నారో రేవంత్ రెడ్డి ఇప్పటిదాకా స్పష్టంగా సమాధానం ఇవ్వలేదన్నారు. కులగణనలో బీసీల సంఖ్య ఎందుకు తగ్గిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని, వారు తీసుకుంటున్న నిర్ణయాల్లో ఏవీ రాజ్యాంగబద్ధత పాటించడం లేదని, బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు , కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ లు పలుమార్లు సరైన సూచనలు చేసినా కాంగ్రెస్



పార్టీ పట్టించుకోలేదని42% రిజర్వేషన్ అమలు చేయాలంటే అందులో 10 శాతం ముస్లింలను కలపకండని, బీసీ కోటాలో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడాన్ని మేము వ్యతిరేకిస్తున్నామని బీజేపీ పెద్దలు చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి పట్టించుకోలేదన్నారు.గవర్నర్, రాష్ట్రపతి లాంటి రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలపై ఒత్తిడి తేవాలని చెబుతూనే, వారిపై విమర్శలు చేయడం రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని, బిజెపి నాయకులు కార్యకర్త స్థాయి నుంచి సాధన చేసి ఎదిగినవారని, కాంగ్రెస్ నాయకుల్లా గాంధీ కుటుంబం మోచేతి నీళ్లుతాగి రాజకీయాల్లోకి రాలేదని, మీలా 2006లో రాజకీయాల్లోకి వచ్చి 2023లో ముఖ్యమంత్రి అవడం వెనుక ఎంతమంది మోచేతి నీళ్లు తాగారో ప్రజలకు అర్థమవుతోందన్నారు. కానీ ఆ మాటల ఫలితంగా వాళ్లే ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి అదే దారిలో నడుస్తున్నారనన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేస్తే బీసీ బిల్లు ఆమోదమవుతుందంటున్నారు. మరి గతంలో మీ పార్టీకి చెందిన ప్రధానులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ బీసీల కోసం ఒక చర్యైనా తీసుకున్నారా? ఒక్క ఉదాహరణ చూపించగలరా? మాటలకంటే చరిత్ర స్పష్టమైన సాక్ష్యం అని ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి బీసీల పై ప్రేమ ఉంటే తాను రాజీనామా చేసి బీసీ ముఖ్యమంత్రి నీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీ హక్కుల పరిరక్షణ కోసం బిజెపి ముందుగానే లౌకికంగా, రాజ్యాంగబద్ధంగా మాట్లాడింది. ప్రధాని నరేంద్ర మోదీ బీసీల పక్షపాతిగా పనిచేశారని ఈ విషయం చరిత్రకు సాక్షి అని ముందు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చట్టసవరణ చేసి బిల్లు రూపొందించి, రాష్ట్రపతి గవర్నర్ వద్దకు పంపిస్తే వారు రాజ్యాంగపరంగా నిర్ణయం తీసుకుంటారని కానీ ముందే డ్రామాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం సరికాదని హెచ్చరిస్తున్నామన్నారు.

# సిపిఎస్ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 19 జనం సాక్షి**...సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు కొరకు హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద పిఆర్టియు ధర్నా చేపట్టడం జరుగుతుంది.రాష్ట్ర మొత్తం ఉద్యోగులు పాల్గొన డం జరుగుతుందని మండల పిఆర్టియు అధ్యక్షులు వాసు దేవరావు తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి సిపిఎస్ ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఉద్యోగులందరూ సిపిఎస్ రద్దు ధర్నాలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి



**బోధన్, ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను మంగళ వారం సాలూరు మండలం మందర్న, హున్స, ఖాజాపూర్ గ్రామాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి పరిశీలించారు. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షానికి నష్టపోయిన రైతులను పరామర్శించి ఖాజాపూర్ గ్రామంలో ట్రాక్టర్ పైన వెళ్లి పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వడ్డీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా అధికార యంత్రాంగానికి సూచించి నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సాలుర మండల అధ్యక్షులు రావుబా గంగాధర్, కిషన్ మోర్చ అధ్యక్షులు చిద్రపు సాయి, మండల ఉపాధ్యక్షులు వెంకట్, యువ నాయకులు వైజనాథ్ పాటిల్, మోహన్ దేశాయ్, వడ్ల బజరంగ్, సిహెచ్ శ్రీనివాస్, సిహెచ్ రమాకాంత్, కన్నా హనుమంతరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ అవార్డ్స్ నామినేషన్ ప్రతి పాఠశాల చేయాలి

### జిల్లా సైన్స్ అధికారి కిషన్



**బోధన్, ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** ఇన్స్పైర్ అవార్డు నామినేషన్ ప్రతి పాఠశాల చేయాలని జిల్లా సైన్స్ అధికారి కిషన్ పిలుపు నిచ్చారు. బోధన్ ఉప విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం బోధన్ లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యా యులకు ఇన్స్పైర్ అవార్డ్స్ నామినేషన్లపై అవగాహన కలిగించారు. .ఇన్స్పైర్ అవార్డ్స్ నామినేషన్స్ జూన్ 15న మొదలైందని సెప్టెంబర్ 15 వరకు ఉంటుందని తెలియజేసినారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి కిషన్ ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రతి పాఠశాల నుండి తప్పనిసరిగా ఐదు నామినేషన్లను అప్లోడ్ చేయాలని, ప్రతి పాఠశాలలో ఒక ఐడియా బాక్సులు ఏర్పాటు చేసి విద్యార్థులు గుర్తించిన సమస్యలకు ఐడియాను సూచించే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించి వాటి ఆధారంగా సంబంధిత ప్రాజెక్టులను అప్లోడ్ చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి నాగయ్య మాట్లాడుతూ, తప్పనిసరిగా ఇన్స్పైర్ అవార్డ్స్ నామినేషన్స్ చేయవలెనని ఏ పాఠశాల దీనికి మినహాయింపు కాదన్నారు. ఎన్జీసీ ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ, నేషనల్ పర్యావరణం కాంపిటేషన్ లో భాగంగా విద్యార్థులతో క్విజ్ కాంపిటీషన్లో పాల్గొని సర్టిఫికెట్ పొందే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు విజయ్, యూసఫ్, బాబు, విజయ, రేఖ, దేవానంద్, శివానంద్ బోధన్ మండల ములోని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్. ఎస్.అన్వర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే నిరసన దీక్ష పేరిట బిజెపి నాయకుల కపట దీక్ష చేపట్టారని విమర్శించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే మెజారిటీ గ్రామాల్లో కోట్లాది రూపాయలతో మెజార్టీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టింది మీకు తెలియదా..?, తాసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణం కోసం పాత భవనాన్ని తొలగిస్తున్న పనులు మీ కళ్ళకు కనబడటం లేదా..? అని ప్రశ్నించారు. కమాన్ పూర్ శ్రీపాద రావు విగ్రహం నుంచి పెంచికల్ పేట రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు నాలుగు కోట్లు కేటాయించగా టెండర్ పూర్తి అయింది.. వర్షాలు పడుతుండటంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో ఆలస్యం జరుగుతున్నది.. దీనిపై రాజకీయమా..? త్వరలోనే కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుంచి శ్రీపాద విగ్రహం వరకు రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టుతాం.. ఆ దిశగా మా నాయకుడు మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు చర్యలు చేపట్టాలని తెలిపారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మండలాన్ని చిన్న భిన్నం చేసిన బిజెపి నాయకులు ఎందుకు నోరు మెదపలేదు.. బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కయ్యారు కాబట్టే పదేళ్లు నోరు నిలపలేదా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు కపట దీక్షలు మాని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, ఏఎంసి డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్, జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గడప కృష్ణమూర్తి, మాజీ కో ఆప్షన్ ఎండి. ముస్తాక్, కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, నవునూరి నర్సాగౌడ్, చాట్ల రాయమల్లు, బోనాల సత్యం, చాట్ల గట్టయ్య, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయు 2 కార్యవర్గానికి ఘనసన్మానం చేసిన పర్శ హన్మాండ్లు



**ఆగస్టు 19 ( జనంసాక్షి ) :**విలేకరుల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు, తేదీ 19-08-2025 మంగళ వారం రోజున బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనం గా ఎన్నికైన గంభీరావుపేట మండల ఐ జే యు అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్ ను ఉపాధ్యక్షుడు బొంగు మల్లేశ యాదవ్,ప్రధాన కార్యదర్శి సంతోష్ చారి కోశాధికారి నరేష్ చారి లతో పాటు బ్రహ్మచారి,అర్జున్ రెడ్డి,అంజయ్య పెరియార్ రామస్వామి ,శంకర్,రమేష్,గణేష్,నారాయణ ,షబ్బీర్,బాలరాజ్,భరత్ ,దేవదాస్ లతో కూడిన కార్యవర్గాన్ని పర్శ హన్మాండ్లు పూలమాలలు శాల్వల లతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న విలేకరులను ప్రభుత్వాలు,పాలకులు ఉపయోగించుకొని వదిలేస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని పర్ష హన్మాండ్లు అన్నారు,తెలంగాణ ఉద్యమ ఉద్ధృతి లో తెలంగాణ రాష్ట్రం సాకారం లో జర్నలిస్టుల పాత్ర అగ్రగామి అని పర్ష హన్మాండ్లు కొనియాడారు ,యాజమాన్యం నుండి విలేకరుల వేతనాలు నామమాత్రమని యాడ్స్ టార్గెట్స్ మాత్రం ఎక్కువన్నారు,వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు , హెల్త్ కార్డులు, మంజూరు చేయాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేసారు,ప్రభుత్వమే విలేకరులకు ఇన్సూరెన్సు చేయాల న్నారు ,విలేకరుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా సీఎం రేవంత్ రెడ్డి వారికి అండగా ఉండాలని కోరారు,విలేకరుల మధ్య వ్యక్తిగత,సిద్ధాంత పరమైన విభేదాలు ఉన్న సమస్యల పై హక్కుల కోసం ఒక్కటి కావాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు,కార్యవర్గాన్ని సన్మానించిన పర్శ హన్మాండ్లు కు అబ్దుల్ రహీం,బొంగు మల్లేశం యాదవులు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు భట్టు ప్రవీణ్,అక్కపల్లి బాలయ్య,రాజ శేఖర్,కా శీరాం, మల్లయ్య పాల్గొన్నారు,

## గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని. ఎస్సై రమాకాంత్



**గంభీరావుపేట ఆగస్టు 19 (జనం సాక్షి):**గణపతి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గంభీరావుపేట మండలంలోని డీజే యజమానులను మరియు గత సంవత్సరం న్యూసెన్స్ చేసిన వ్యక్తులను వీరందరినీ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ చేసిన అనంతరం తహసీల్దార్ ముందు ముందస్తు గా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా బైండోవర్ చేయడం జరిగింది, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా డీజే బాక్సులు పెట్టినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని ఎస్సై రమాకాంత్ తెలిపారు

## నియామక పత్రాలు అందుకున్న బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ప్రతినిధులు

**బోధన్, ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గత నెలలో త్రైవార్షిక ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. అయితే అందులో గెలుపొందిన వారికి మంగళవారం వరంగల్ జిల్లాలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో నియామక పత్రాలను అందించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన న్యాయవాది ప్రవీణ్ దేశ పాండేకు ఉపాధ్యక్షులుగా, బోధన్ పట్టణంకు చెందిన ప్రవీణ్ మహారాజ్ కి ఆర్గనైజర్ సెక్రెటరీగా జిల్లాలో ఉన్నటువంటి వారికి ప్రమాణ పత్రాలను అందించారు. నియామక పత్రాలను రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామేశ్వరరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వనంపల్లి జగన్మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శులు, ఇతర జిల్లాల నుంచి బ్రాహ్మణ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



# బైక్ దొంగతనం చేసిన ఇద్దరి నిందితులకు 9 నెలల జైలు



కామారెడ్డి జిల్లా ప్రతినిది ఆగస్టు 19 (జనం సాక్షి)2024 డిసెంబర్ 11 నాడు బత్తుల హరికృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు, దేవవరం, పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ వాసి, ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్ట నిర్మాణంకోసం మేస్త్రీగా పని చేస్తూ ఎల్లారెడ్డిలో నివసిస్తున్నాడు. పని ముగించుకుని రాత్రి 9 గంటల సమయంలో తన స్నేహితుని యూనికాన్ మోటార్ సైకిల్ %AP28BP%5472 ను తన ఇంటి ముందు పార్క్ చేసి పడుకున్నాడు. మరుసటి రోజు ఉదయం లేచి చూసేసరికి బైక్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినా దొరకకపోవడంతో 2024 డిసెంబర్ 12 నాడు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కేమరాలను పరిశీలించగ వచ్చిన ఆధారాల ద్వారా మరియు పాత నేరస్తుల కదలికల ద్వారా ఎర్ర అశోకు తండ్రి కిష్టయ్య దొడ్ల గోపాలు తండ్రి పోచయ్య, అనే వ్యక్తులను నేరస్తులుగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది.ఇట్టి విషయములో నేరస్తులపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాధారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని ఎల్లారెడ్డి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యం. సుష్మ నిందితులకు 9 నెలల జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.పోలీస్ తరపున వాదన వినిపించిన పిపి రామకృష్ణ,ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన ఎల్లారెడ్డి ఎస్ హెచ్ఓ మహేష్ ని, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి,సీడీవో టి. వెంకటరమణ ను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# సన్న రకం వడ్లకు బోనస్ ఇవ్వాలి: బస్వరాజ్ దేశాయ్



పెద్ద కొడప్గల్ ఆగస్టు 19 (జనంసాక్షి): సన్న రకం వడ్లకు బోనస్ ఇవ్వాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షులు బస్వరాజ్ దేశాయ్ తెలిపారు. మంగళవారం తహసిల్దార్ దశరథ్ కు భారతీయ కిసాన్ సంఘ్ కమిటీ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బస్వరాజ్ దేశాయ్ మాట్లాడుతూ.. సన్న రకం వడ్లు కొనుగోలు చేసి సుమారు మూడు నెలలు గడుస్తుందని, నేటి వరకు బోనస్ విడుదల కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే బోనస్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ కమిటీ సభ్యులు, రైతులు, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ వైర్ల వద్ద జాగ్రత్తలు పాటించాలి

## విద్యుత్ సిబ్బంది సంప్రదించాలి

## భారీ వినాయక విగ్రహాలు తరలించేటప్పుడు



గాంధారి, ఆగస్టు 19(జనం సాక్షి) గాంధారి మండలం, లింగంపేట్ మండలం, వినాయక చవితి పండగ సందర్భంగా మండపల నిర్వహకులు భారీ వినాయక విగ్రహాలను కొనుగోలుచేసి హైదరాబాద్, సిరిసిల్ల, నిజామాబాద్, నగరాల నుండి స్వంత గ్రామాలకు రవాణా చేస్తున్న సందర్భంగా లింగంపేట్ సబ్ డివిజన్ ఏ డి ఈ చికోటి మల్లేశం, విద్యుత్ శాఖ తరుపున మండప నార్వాహకులు గాంధారి, లింగంపేట్, శెట్టిపల్లి సంగారెడ్డి, సర్వపూర్ మండల పరిధి ప్రారంభ సమయంలోనే మా విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మా సిబ్బంది అందుబాటులో వుండి భారీ విగ్రహాలను విద్యుత్ వైర్లను జరిపి మీ మండపల దగ్గరుకు చేరావేస్తారని తెలిపారు. నిర్వాహకులు స్వాతగా చేతులతో, కర్రలతో విద్యుత్ వైర్లను తకారాదని తెలిపారు. ఈ క్రింది నెంబర్ లకు సమాచారం ఇచ్చి వినాయక మండప నిర్వాహకులు సహకరించాలని తెలిపారు. ఏ డి ఈ 87124 82308 ఏఈ గాంధారి 87124 82282, ఏఈ సర్వపూర్ 87124 8298, ఏ ఈ లింగంపేట్ 87124 82292, ఏ ఈ శెట్టిపల్లి సంగారెడ్డి 87124 82306, పై నంబర్లను సంప్రదించగలరని కోరారు.

# సెప్టెంబరు 1న మహా ధర్నాను విజయవంతం చేయాలి



కొత్తగూడ ఆగస్టు 19 జనంసాక్షి:మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మహాధర్నా గోడ పత్రికను ఆవిష్కరించారు .కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ను రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని అములు చేయాలని డిమాండ్ చేస్తు సెప్టెంబర్ ఒకటవ తేదీన నిర్వహించనున్న మహా ధర్నా ను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులందరు తరలిరావాలని పీఆర్టీయు మండల అధ్యక్షులు ఇర్ప చంద్రయ్య సువర్ణపాక క్రిష్ణ పిలుపు నిచ్చారు. ఇందిరా పార్కు వద్ద ఈ మహా ధర్నా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసం బాబురావు , జిల్లా బాధ్యులు రామస్వామి ,మండల బాధ్యులు వాసం పాపయ్య , ఆలూరి శంకరయ్య , మండల బాధ్యులు గుమ్మడి లలిత , గురుకుల పాంశాల ప్రిన్సిపల్ కల్పన , ప్రధానోపాధ్యాయులు ఆదిలక్ష్మి . మోహన్ , భరత్ పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ చేస్తే కఠిన చర్యలు

కొత్తగూడ ఆగస్టు 19 జనంసాక్షి:మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం పోగులపల్లి లోని ఎరువుల డిపోలో తనిఖీ చేయడం జరిగింది.సుమారు 444 బస్తాల యూరియా రైతులకు దగ్గరుండి పంపిణీ చేయడం జరిగింది.అనంతరం మండల రైతు వైదికలో స్పెషల్ ఆఫీసర్ సురేష్ ఆధ్వర్యంలో డీలర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది.అధికారులు ప్రత్యేక అధికారి సురేష్,తహసీల్దార్ రాజు, వ్యవసాయ అధికారి మాట్లాడుతూయూరియా బ్లాక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయిని అన్నారు.జిల్లా కలెక్టర్ తో పాటు టార్క్ ఫోర్స్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు.ఎలాంటి అవకతవకలు జరిగిన వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీలర్లు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో జరిగిన అవకతవకలపై రూ.46 వేల 527 రికవరీ చేయాలి

## ఆదేశాలు జారీచేసిన వరంగల్ డిఆర్డిఓ కౌసల్య దేవి



చెన్నారావుపేట, ఆగస్టు 19 (జనం సాక్షి): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో జరిగిన అవకతవకల పై డబ్బులను రికవరీ చేయాలని వరంగల్ డిఆర్డిఓ కౌసల్య దేవి మంగళవారం ఆదేశాలను జారీ చేశారు. చెన్నారావుపేట మండలంలోని 30 గ్రామాలలో 1 ఫిబ్రవరి 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ బృందం సభ్యులు 1ఆగస్టు నుండి 11 ఆగస్టు వరకు గ్రామాలలో సోషల్ ఆడిట్ ను నిర్వహించి గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈనెల 12వ తేదీన 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభను చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పి, డిఆర్పీలు గ్రామాలలో ఉపాధి హామీ పనుల పై నిర్వహించిన సోషల్ ఆడిట్ నివేదికలను డిఆర్డిఓకు సమర్పించారు. వారు సమర్పించిన నివేదికల ఆధారంగా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఏపీఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల నుండి డబ్బులను రికవరీ చేయాలని ఆదేశించారు. అక్కల్ చెడ ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.153, అమీనాబాద్ ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ. 676, పంచాయతీ కార్యదర్శికి రూ.676, అమృతండాలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.500, బాపునగర్ లో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.150, పంచాయతీ కార్యదర్శికి రూ.150, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.779, చెన్నారావుపేటలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.1040, పంచాయతీ కార్యదర్శికి రూ.500, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.1172, ఈసీకి రూ.1172, ఏపీఓకు రూ.540, పిఓకు రూ. 541, గొల్లభామ తండాలో పంచాయతీ కార్యదర్శికి రూ.210, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.509, జల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.1379, పంచాయతీ కార్యదర్శికి రూ.1379, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.2 వేలు, జోజిపేట నారాయణ తండా గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.2 వేల 149, కాల్ నాయక్ తండ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.304, ఖాదర్ పేటలో టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.1171, కోనాపురంలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.1202, పంచాయతీ కార్యదర్శికి రూ.2 వేల 203, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.1844, లింగాపురంలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.500, పంచాయతీ కార్యదర్శికి రూ.500, ఏపీఓకు రూ.1000, పత్తి నాయక్ తండాలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.500, ఈసీకి రూ.500, పుల్లయ్య బోడు తండాలో టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.500, ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.500, శంకరం తండాలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.4 వేల 164, పంచాయతీ కార్యదర్శికి రూ.4 వేల 164, కంప్యూటర్ ఆపరేటర్ కు రూ.232, ఉప్పరపల్లిలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.230, పంచాయతీ కార్యదర్శికి రూ.232, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.8 వేల 795 మొత్తం 46 వేల 527 రూపాయలను రికవరీ కింద డబ్బులు చెల్లించాలని ఆదేశాలను జారీ చేశారు. రికవరీ కింద డబ్బులు చెల్లించకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్ష శిబిరం



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 19 ( జనం సాక్షి ) :స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ ఉన్నత పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా, ఆరోగ్య మరియు నైపుణ్యల అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల ను దత్తత తీసుకోవడంతో పాటు విద్యాభ్యాసం చేస్తు న్న విద్యార్థులకు అప్ గ్రేడ్ మై క్లాస్ రూమ్ సంస్థ సహకారముతోవాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోడులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరయిన ఏ ఎం ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ముందుకు వచ్చి పిల్లలకు అవసరం అయిన విద్య, కళలు ఆరో గ్యం వంటి అంశాలపైన పనిచేయడం అభినందనీయం అని కొనియాడారు.అధ్యక్షతవహించిన మండల విద్య అధికారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమురయ్య మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ తమ పాఠశాలను దత్తత తీసుకొని పిల్లలకు అవసరం అయిన కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, స్పోకెన్ ఇంగ్లీష్ మోటివేషన్ లాంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా తమ పిల్ల ల అభివృద్ధికి ఎంతగానో సహాయ పడుతుందని అన్నారు. ఎర్త్ ఫౌండేషన్ కో ఫౌండర్ కలవేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం తో పాటు వారి వ్యక్తి గత అభివృద్ధికి అవసరమైన సేవలు కొనసాగించడం జరుగుతుంది అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల పిల్లలకు ఆట వస్తువులు ఇవ్వడం పాఠశాల హెచ్ఎం ఆనందం వ్యక్త పర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, కోఆర్డినేటర్లు రాజు, ఆంజనేయులు,మోటివేషన్ స్పీకర్ నరేష్,తదితరప్రతినిధులు పాల్గొన్నారు.